

# తప్పెవరిది?

## శ్రీమతి న్యాయపతి కమలారాంజీ

అభిషేక్ రాత్రి పది గంటలయినా ఇంకా ఆఫీసులోనే వున్నాడు.

ఫోన్ రింగయింది.

"హలో! అభి స్పీకింగ్!"

"అన్నయ్యా!" అవతల్నుంచి రవళి గొంతు అది.

"ఏంటమ్మా?"

"వదిన ఆఫీసు నుంచి యింకా రాలేదు!" ఆమె స్వరంలో ఆందోళన!

"వాళ్ళ ఆఫీసులో ఏదన్నా పని వుందేమో. ఆఫీసుకి ఫోన్ చేశావా?"

"ఆఫీసుకి ఫోన్ చేశాను. సాయంత్రం అయిదు గంటలకే వెళ్ళిపోయిందని చెప్పారు. వదిన వాళ్ళమ్మవాళ్ళింటికి కూడా ఫోన్ చేశాను. అక్కడక్కూడా రాలేదుట!" ఏడుపు గొంతుతో అంది రవళి.

ఈసారి కించిత్ భయపడ్డాడు అభిషేక్.

ఎక్కడికి వెళ్లి వుంటుంది? ఆఫీసులోనూ లేక, ఇంటికీ రాక, వాళ్ళమ్మవాళ్ళింటికీ వెళ్ళక ఎక్కడికి వెళ్ళి వుంటుంది?...అభిషేక్‌కి ఎంత ఆలోచించినా అంతు పట్టడం లేదు. వెంటనే అత్తవారింటికి ఫోన్ చేశాడు.

"హలో మావగారా! వసంతగాని మీ ఇంటికి వచ్చిందా? ఆఫీసు నుంచి యిప్పటిదాకా ఇంటికి రాలేదట. ఇంట్లో అందరూ కంగారు పడుతున్నారు. అందుకని ఫోన్ చేశాను."

"ఏమో! మాయింటిక్కూడా రాలేదు. ఎక్కడికి వెళ్లిందో మరి!" వసంత తండ్రి నింపాదిగా జవాబిచ్చి ఫోన్ పెట్టేశాడు.

అభి ఆశ్చర్యపోయాడు. కూతురు కనబడ్డంలేదంటే ఆయన ఏమాత్రం ఆతృత కనబర్చకపోవడం నమ్మశక్యంగా లేదు.

ఇవతలకొచ్చి బైక్ స్టార్ట్ చేశాడు. ఇంట్లోకి వస్తూనే "అమ్మా! ఏమయింది? ఎందుకు వెళ్లిపోయింది? ఇంట్లో ఎవరైనా ఏమన్నా అన్నారా?"

అప్పుడు రవళి కలగజేసుకుంది.

"ఉదయం ఆఫీసుకెళ్తున్నప్పుడు అమ్మ విసుక్కుంది వదిన మీద!"

"ఎందుకు?"

"ఎందుకేమిటి అన్నయ్యా! అన్నీ తెల్సి ఏమీ తెలియనట్టు అడుగుతావేం? వదిన ఒక్క పని కూడా ముట్టుకోదు. పొద్దున్నించి రాత్రి దాకా అన్ని పన్లు అమ్మే చేస్తుంది. వదిన పన్లు కూడా అమ్మే చేస్తుంది. వదనకి ఏ పనీ రాదుట. అందుకే ఇవాళ అమ్మ గట్టిగా కోప్పడింది."

"ఏమంది?" తల్లి వైపు అనుమానంగా చూస్తూ అడిగాడు అభి.

"నీకు ఏ పనీ చేతకాదు. అలాంటప్పుడు మీ అమ్మవాళ్ళు నీకు పెళ్ళెందుకు చేశారు? అంత పన్లు చేత కానపుడు పెళ్లి చేసుకోకపోవాల్సింది. అసలు నువ్వు ఏ పనీ ముట్టుకోవడం లేదు. పైగా నీ పన్లు కూడా మేమే చెయ్యాల్సి వస్తుంది. ఏమిటి నీ ఉద్దేశం?" అని నిలదీసి అడిగింది. అప్పుడు వదిన "పెళ్లెందుకు చేశారా అని నేను కూడా ఆలోచిస్తున్నాను" అంది ఎటో చూస్తూ.

"పెళ్లంటే అంత ఇష్టం లేకపోతే పెళ్లికి ముందే మీ నాన్నతో చెప్పవలసింది" అంది అమ్మ కోపంగా.

"పోనీ యిప్పుడు మాత్రం ఏం

మించిపోయింది? విడాకులు తీసుకుంటాను" అంది వదిన ఏదో ఆలోచిస్తూ.

"వెళ్ళు. వెళ్ళి ఆ మాటే చెప్పు మీ నాన్న దగ్గరకెళ్ళి" అంది అమ్మ విసుగొచ్చి. అంతే! తర్వాత వదిన ఆఫీసుకి వెళ్ళిపోయింది. మరి రాలేదు" బెదురుతూనే అంతా చెప్పింది రవళి. అభిషేక్ తల పట్టుక్కూర్చున్నాడు. పోలీసు రిపోర్ట్ యివ్వాలంటే ఏదో భయం! ఏ ఫ్రెండింటికో వెళ్ళి వుంటుంది. పొద్దున్నే వచ్చేస్తుందని సరిపెట్టుకున్నాడు. కాని వసంత వున్నా లేనట్టు వాళ్ళ నాన్న అబద్ధం చెప్పాడని అభి వూహించలేకపోయాడు.

రాత్రి పడుకున్నాడు. కాని నిద్ర పట్టలేదు. జరిగినవన్నీ కళ్ల ముందు కదిలాయి.

✳ ✳ ✳

అభిషేక్ ఇంజనీరు. మంచి కంపెనీలో వుద్యోగం. వాళ్ల అమ్మ, నాన్న అభిషేక్‌ని చాలా కష్టపడి చదివించారు. ఏ తల్లిదండ్రులయినా తమ పిల్లల్ని కష్టపడి చదివించడానికే ప్రయత్నిస్తారు. పిల్లలు పుట్టినప్పటికంటే వాళ్ళు ప్రయోజకులైనప్పుడే ఆ తల్లిదండ్రులకి నిజమైన వుత్సాహం కలుగుతుంది! కాని అభి తండ్రి రామస్వామిది చాలా చిన్న వుద్యోగం. అతని జీతంతో రెండు పూటలా కడుపు నిండా తినడమే కష్టం. అయినా ఎలాగో కిందా మీదా పడి కొడుకుని చదివించాడు. శకుంతల అన్నంతో పాటు ఆప్యాయతని, అనురాగాన్ని కూడా కలిపి ముద్దలు తినిపించేది! అలాంటి తల్లిదండ్రులకి అభి ఎంతో ఋణపడి వున్నాడనే చెప్పాలి!

ఉద్యోగంలో చేరిన సంవత్సరానికి అనుకోకుండా అభికి ఒక అమ్మాయితో పరిచయమయింది. ఆ అమ్మాయి పేరు శ్వేత. శ్వేత సన్నజాజి తీగలా సన్నగా, తెల్లగా వుంటుంది. చాలా ఫాస్ట్ అండ్ స్మార్ట్. అభి వాళ్ల ఆఫీసులోనే పని చేస్తున్నది. అందరితో చాలా సరదాగా, చనువుగా మూవ్ అవుతుంది. అభి స్వతహాగా మర్యాదస్తుడు, మొహమాటస్తుడు, భయస్తుడు కూడా! ఆ అమ్మాయిని రోజూ చూస్తున్నా తప్పించుకు తిరిగేవాడు అభి. కాని ఒకరోజు,

"హాయ్" అంటూ తనే వచ్చి పలకరించింది శ్వేత.

"మీరు ప్రవరాఖ్యునికి వారసులా?" నవ్వుతూ అంది.

ఆమె అన్నది మొదట అర్థం కాలేదు అభిషేక్‌కి.

ఎందుకంటే ప్రవరాఖ్యుడి గురించి వర్ణించి చెప్పగానే ఆడ పిల్లలా బోలెడు సిగ్గు పడిపోయాడు.

"కమాన్ అభి! ఈ హైటెక్ యుగంలో కూడా యింకా నీలా సిగ్గుపడే మగాళ్ళున్నారంటే నాకు చాలా ఆశ్చర్యంగా వుంది! మగాడు మగాడిలా వుండాలి. ఆడపిల్లలా సిగ్గు పడ్డం మగాడికి బావుండదు. ప్లీజ్ కమ్ విత్ మి. లెటజ్ హేవ్ సమ్ సాఫ్ట్ డ్రింక్ ఆర్ కాఫీ!" అభి చేతిని పట్టి లాగుతూ అనేసరికి అభిషేక్ బిత్తర చూపులు చూశాడు. అయినా ఒక ఆడపిల్ల అలా చనువుగా పిలుస్తున్నప్పుడు లేవక తప్పలేదు అభికి...అలా ఏర్పడ్డ పరిచయం చాలా దూరం వెళ్లింది. అందంగా, హేండ్సమ్‌గా వుండే అభి అంటే ఏ ఆడపిల్ల ఇష్టపడదు? అభికి శ్వేత అంటే చాలా యిష్టం ఏర్పడింది. పార్కులో పక్కపక్కనే కూర్చుని స్వీట్ నథింగ్స్ చెప్పుకుంటూ వుంటే సడెన్‌గా అభి అన్నాడు "శ్వేతా! నువ్వు నన్ను పెళ్ళి చేసుకుంటావా?" అభిలాంటివాడు అలా అడిగేసరికి శ్వేత మొదట తెల్లబోయింది. తర్వాత అందంగా సిగ్గు పడుతూ నవ్వింది.

"శ్వేతా! నువ్వెప్పుడూ చీర కట్టుకోవా అసలు?" టైట్ జీన్స్‌లోనే ఎప్పుడూ కనిపిస్తున్న శ్వేతని చీరలో చూడాలని ముచ్చటపడి అడిగాడు అభి. శ్వేత చురుగ్గా చూసింది అభిషేక్ వైపు.


"అమ్మో! నాకు చీర కట్టుకోవడం అంటే భయం బాబూ! పైగా నీలాంటి అందమైన కుర్రాడ్ని చూస్తే పైట దాని స్థానంలో అది...వుండక...అల్లరి పెట్టేస్తుంది! ఆ జారిపోతున్న పైటతో నేను పాట్లు పడలేను!" చేతులు తిప్పుతూ అనేసరికి అభి నవ్వాపుకోలేకపోయాడు.

"యూ! నాటి గర్ల్!" ఆమె నెత్తి మీద చిన్నగా మొట్టికాయ పెట్టాడు అభి.

శ్వేత విషయం ఇంట్లో చెప్పాడు. వాళ్ళు వప్పుకుంటారనే నమ్మకంతో వున్నాడు. కాని అభి తల్లిదండ్రులు అస్సలు వప్పుకోలేదు.

"జీన్ పాంట్లు వేసుకుని, జుట్టు విరబోసుకుని, తిరిగే అమ్మాయి మన యింటి కోడలుగా వూహించుకోలేక పోతున్నాంరా అభీ! పైగా ఆ అమ్మాయి చాలా ఫాస్ట్ అంటున్నావు. అలాంటి అమ్మాయి మనింటికి వస్తే ముందు ముందు చాలా సమస్యలు వస్తాయి! అంత చురుకైన పిల్ల పెద్దవాళ్లు చెప్పిన మాట వినదు. భర్తని కూడా లక్ష్య పెట్టదు. రేపు యింకో మగాడితో ఇలాగే తిరగదన్న నమ్మకం ఏమిటి? పొద్దున్న ఎప్పటికీ లేవదు. ఇంట్లో ఏ పనీ చేయదు! నిన్ను మేం ఎంత కష్టపడి పెంచామో నీకు తెలుసు. ఈనాడు నువ్వు ప్రయోజకుడివై ఇంత పెద్ద వుద్యోగంలో వుండడానిక్కారణం మేమేనని నువ్వు గుర్తుంచుకుంటే మంచిది. నువ్వు ఆ అమ్మాయిని మర్చిపో. నీకు తగిన అమ్మాయిని, మంచి అమ్మాయిని, సంసార పక్షంగా వుండే అమ్మాయిని మన ఇంటి పరిస్థితులు, స్థితి గతులు తెల్సిన అమ్మాయిని...ఇచ్చి పెళ్లి చేస్తాం. నువ్వు నీ పెళ్లి విషయంలో తొందరపడకు.మాకు నీ సుఖ సంతోషాలకంటే ముఖ్యమైనదేదీ ఈ ప్రపంచంలో లేదు. అందుకని మమ్మల్ని అర్థం చేసుకో. నిన్నే నమ్ముకున్న మా యిద్దరికీ ఈ మాత్రం మనశ్శాంతిని మిగుల్చు..."శకుంతల కళ్లనీళ్ళు పెట్టుకుంది.

అభిషేక్ మరేం మాట్లాడలేకపోయాడు. వాళ్లమ్మని ఎదిరించి శ్వేతని పెళ్లి చేసుకునే



## మనస్సు

అసువులే
అశ్వాలై
మనస్సే
రథమై
సమయం
సారథియై
సాగుతోంది
బతుకు పయనం!
రథంలో స్థలం
మితమైనదే!
సమయం మనకై
ఆగనిదే!
అయినా
వెర్రిమనస్సు
ఆశలకు
అపరిమితంగా
చోటిచ్చింది!
అవస్థ పడుతోంది!
ప్రాణాల్ని
ఫణంగా పెట్టింది
ఆయాస పడుతోంది!
పాపం!
మనస్సుకేం
తెలుసనీ!
ఈదారి
రహదారి కాదని...
ఈ రథం
ఎప్పుడో
ఎక్కడో
బోర్లాపడుతుందని...
సమయం
పరిహసిస్తుందని...
ఈ పయనం
గమ్యం
చేరనిదని...
పాపం!
వెర్రి మనసు
దానికేం
తెలుసనీ!

**- వాసాల నరసయ్య**

సాహసం చెయ్యలేకపోయాడు. తన ఒక్కడి సంతోషం కోసం, సుఖం కోసం కనిపెంచిన తల్లిదండ్రుల్ని క్షోభ పెట్టడం అవివేకం అనిపించింది. అందుకని తన పెళ్లి విషయంలో తుది నిర్ణయాన్ని తల్లిదండ్రులకే వదిలేశాడు.

శ్వేతకి ఆ విషయం చెప్తే ఆమె అంత సీరియస్‌గా తీసుకోలేదు. విపరీతంగా బాధపడిపోయి ఆత్మహత్య చేసుకుందామనుకునే రకం కాదు ఆ అమ్మాయి!

"ఓ.కే. ఇట్సాల్‌రైట్. కభీ కభీ ఐసాభీ హోతాహై! లీవ్ యిట్ యార్! మనం మంచి ఫ్రెండ్స్‌గా వుందాం" తేలిగ్గా అనేసింది శ్వేత.

ఆ అమ్మాయి ఎంత రాద్ధాంతం చేస్తుందోనని భయపడిన అభిషేక్ మనసు కొంచెం తేలిక పడింది. తర్వాత ఎన్నో సంబంధాలు వచ్చాయి. కాని శకుంతలకి నచ్చక కొన్ని, రామస్వామికి నచ్చక కొన్ని, రవళికి నచ్చక కొన్ని రిజక్ట్ చేశారు.

"అభీ! నీ అభిప్రాయం చెప్పు. ఏం చేద్దాం?" అని తల్లి అడిగితే, "నాకేం తెలియదు. మీకెలా తోచితే అలా చేసుకోండి!" అనేశాడు అభి. శ్వేత కానప్పుడు ఎవరయితేనేం అన్న అభిప్రాయం అతనిది. ఆఖరికి ఒక సంబంధం వచ్చింది. ఆ అమ్మాయి వాళ్లది విశాఖపట్నంకి దగ్గరగా వున్న పల్లెటూరు. ఆ అమ్మాయి వైజాగ్‌లో వాళ్ల చిన్నాన్న గారింట్లో వుండి డిగ్రీ పూర్తి చేసింది. ఆమె విశాఖపట్నంలోనే వుద్యోగం చేస్తున్నది. మొదట శకుంతల, రామస్వామి వెళ్లారు పిల్లని చూడ్డానికి! ఆ వూర్లో వాళ్లకి బాగా ఆస్తిపాస్తులున్నాయి. పిల్ల చూడ్డానికి ఫర్వాలేదు. నెమ్మదిగా అణుకువగా వుంది. పెద్దలంటే గౌరవ మర్యాదలున్న అమ్మాయిలానే కనిపించింది. ఇంట్లో పనులన్నీ చేస్తూ, యింట్లో వాళ్లతో కల్సిపోయే విధంగా వుంటే చాలనుకున్నారు వాళ్లు. ఆ అమ్మాయిని చూస్తే అలాంటి అభిప్రాయమే కలిగింది. వాళ్లివ్వబోయే కట్నం కానుకలు కూడా వీళ్లకి బాగా నచ్చాయి. ఇంటికొచ్చి అభితో అన్నారు- "ఆ అమ్మాయి మాకు అన్ని విధాలా నచ్చింది. మాకు నచ్చితే మా అబ్బాయికి నచ్చినట్టే. మావాడెప్పుడూ మా మాట కాదనడు అని చెప్పాం. అయినా ఒకసారి నువ్వు వెళ్లి చూసిరా. ఇంత మంచి సంబంధం మళ్లీ దొరకమంటే దొరకదు. అది మాత్రం నిజం!"

"మీకు నచ్చింది కదా! చాలు. నేను ఇంక చూడ్డం ఎందుకు?" అన్నాడు అభి విసుగ్గా. కాని తల్లిదండ్రుల బలవంతం మీద అభికి ఆ అమ్మాయిని చూడక తప్పలేదు. వచ్చాక 'మీఇష్టం" అనేశాడు.

శకుంతల, రామస్వామి మాత్రం కాబోయే కోడలి గురించి మనసులోనే ఎన్నో లెక్కలు వేసుకున్నారు...

అభి తమకు ఒక్కడే కొడుకు! వాడి మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కోడలు తెలివైనది, గడుసుది వస్తే, వచ్చిన మూడు రోజులకే వాడ్ని తన కొంగుకి కట్టేసుకుంటుంది. తమ కొడుకుని తమ నుంచి వేరు చేస్తుంది. అమ్మాయి అందమైనదైతే యిహ వాడు ఎంతసేపూ దాని కొంగు పట్టుకు తిరుగుతాడు! తమ మాట వాడికి చేదు అయిపోతుంది!

విత్తనం నాటి నీళ్లు పోసి పెంచాక మొక్క పెద్దయి వృక్షంగా మారి ఫలాల్నిచ్చే సమయానికి ఆ ఫలాల్ని ఎవరో కోసుకుపోతే, విత్తనం నాటి మొక్కని పెంచి పెద్ద చేసిన వారి గతి ఏమవుతుంది? అదీ ఆ తల్లిదండ్రుల భయం! అందుకే అలాంటి కోడల్ని చేసుకోవడానికి నిశ్చయించుకున్నారు. ఇప్పుడు కొడుకు సంపాదన మీదే తామందరూ ఆధారపడి బ్రతుకుతున్నారు. కోడలు అమాయకురాలిలా వుంది. కనుక రేపు పెళ్లయ్యాక కోడలి సంపాదన కూడా తమదే అవుతుంది. కోడలు జీతమంతా తెచ్చి తమ చేతుల్లో పోస్తుంది. ఇంట్లో అన్ని పనులు చేయించుకుని యిక మీదటైనా కాలు మీద కాలేసు క్కూర్చుని సుఖ పడవచ్చు..." అన్న ఆలోచనలు బయలుదేరాయి వాళ్లిద్దరి మనసుల్లో.

వసంతకి, అభికి ఎంగేజ్‌మెంట్ అయిపోయింది. ఈ రోజుల్లో ఎంగేజ్‌మెంట్ అయితే చాలు ఇంక పెళ్లయినట్టే భావించి చాలా మంది అమ్మాయిలు, అబ్బాయిలు చెట్టాపట్టాలేసుకుని, సినిమాలకి, పార్కులకి, పార్లర్లకి వెళ్లిపోతున్నారు...

వసంత తండ్రిఫోన్ చేశాడు అభికి.

"బాబూ! నువ్వు మా యింటికిరా. ఇప్పుడింక నువ్వు యధేచ్ఛగా రావచ్చు. వెళ్లొచ్చు. వసంతా, నువ్వు కల్సి అలా సరదాగా ఎక్కడికైనా వెళ్లిరండి."

"అలాగే!" అన్నాడు అభి మొహమాటపడుతూ. కాని అభికి వసంత పట్ల ఒక స్తబ్ధత ఏర్పడింది. ఆమెతో తిరగడం వూహించుకుంటే ఏదోలా వుంది. పైగా అతని తల్లిదండ్రులు కూడా వప్పుకోలేదు. వాళ్ల భయాలు వాళ్లవి!! ఇప్పట్నుంచే వాళ్ళిద్దరూ క్లోజ్‌గా తిరిగితే ఈ బడుద్ధాయి ఆ అమ్మాయి మీద మోజు పెంచుకుంటాడేమో! ఆ అమ్మాయి ఎలా చెప్తే అలా చెయ్యొచ్చు అన్న అనుమానం

కలిగింది. కొడుక్కి మంచిగానే నచ్చజెప్పారు.

"చూడు అభీ! ఎంగేజ్‌మెంట్ అయిపోయినా పెళ్లికి ముందు అమ్మాయి, అబ్బాయి కల్సి తిరగడం మన వంశాచారం కాదు. మనకి అచ్చిరాదు. అందుకని నువ్వు వాళ్లింటికి వెళ్లకు పెళ్లయిందాకా!"

"అలాగే!" అన్నాడు అభి బుద్ధిగా తలూపుతూ. అమ్మానాన్నల మాట వింటే కనీసం వాళ్ల మొహాల్లో సంతోషపు వెలుగులు చూడవచ్చని అతని అభిప్రాయం!

పెళ్లయిందాకా అభి వసంత వాళ్లింటికి వెళ్లలేదు. ఆమెతో ఫోన్‌లోనూ మాట్లాడలేదు. ఒకటి రెండుసార్లు వసంత తండ్రి ఫోన్ చేశాడు. మొహమాటానికి ఏవో రెండు మాటలు మాట్లాడి వూరుకున్నాడు.

పెళ్లికి ముందే రెండు లక్షలు కట్నం పుచ్చుకున్నారు అభి తల్లిదండ్రులు. ఆ డబ్బుతో శకుంతల జత గాజులు, ఒక గొలుసు చేయించుకుంది. కూతురి కోసం కూడా జత గాజులు చేయించింది. నెక్లెసు కొంది. ఇంట్లో ఫ్రిజ్ లేక ఇబ్బంది పడుతున్నారు. ఫ్రిజ్ కొన్నారు. అందరూ మంచి బట్టలు కుట్టించుకున్నారు. కూతురికి, కోడలకి,తనకి పట్టు చీరలు తీసుకుంది. మిగిలిన డబ్బు కొంత బ్యాంకులో వేసి, కొంత పెళ్లి ఖర్చులకని వుంచారు. అభి, వసంతల పెళ్లి ఘనంగానే జరిగింది. వసంతవాళ్ల నాన్న బాగా పలుకుబడి వున్న మనిషి. ఎవరూ వేలెత్తి చూపని విధంగా కూతురి పెళ్లి బాగా జరిపించాడు. పెళ్లి చూపుల్లో అదో రకంగా కనిపించింది వసంత. కాని మరీ అందవికారేమీ కాదు. శ్వేత అంత అందంగా లేకపోయినా బాగానే వుందనిపించింది అభికి! పూల పానుపు మీద తనకి దూరంగా భయపడుతూ ఒదిగి కూర్చున్న వసంతని చూడగానే పాపం జాలేసింది. దగ్గరకు తీసుకుందామని లేచి పక్కన కూర్చోగానే దెబ్బ తిన్న హరిణిలా చూసి అక్కడ్నుంచి మాట్లాడకుండా లేచి ఇంకా దూరంగా వెళ్లబోయింది. సిగ్గేమో అనుకున్నాడు కొన్ని రోజుల దాకా! ఆమె వైఖరి అర్థం కాక తను కూడా ముభావంగా వుండడం మొదలు పెట్టాడు!...

శకుంతల కోడల్ని ముద్దుగా చూసుకుంటున్నది. వసంతకి ఏ పనీ రాదు. పని చేస్తానని కూడా అనలేదు. అయినా శకుంతల కోడలికి అన్ని సపర్యలు చెయ్యడం మొదలు పెట్టింది. ఒక నెల రోజులు చాలా శ్రద్ధగా కోడలి పన్లు అన్నీ చేసిన శకుంతలకి వసంత తన జీతం తెచ్చి యిచ్చే సూచనలు కనబడకపోయేసరికి, సహనం నశించిపోయింది. "ఉద్యోగం వెలగబెడ్తున్నది. కాని ఎవర్ని ఉద్ధరించడానికి. అభి ఒక్కడి జీతంతో ఇల్లు గడవడం కష్టం అని చేసుకున్నాం! అలాంటిది ఆ పిల్ల జీతం సంగతే ఎత్తదేంటి?!" శకుంతల సణగడం మొదలు పెట్టింది. అప్పట్నుంచి కోడలి పట్ల ఆమె ప్రవర్తన మారిపోయింది.

వసంత బోలెడు సారె సామానుతో వచ్చింది. వస్తున్నప్పుడు బోలెడు డ్రస్సులు, చీరలు తెచ్చుకుంది. రవళి సంతోషానికి అవధుల్లేవు. వదిన డ్రస్సులు, చీరలు, నెయిల్ పాలిష్, క్రీములు, పౌడర్, వగైరాలన్నీ ఆమెని అడక్కుండానే వాడెయ్యడం మొదలు పెట్టింది.

ఒక రోజు వసంత అంది "నన్నడక్కుండా అవన్నీ ఎందుకు తీస్తున్నావు? తీసినా వాటి మీద సరిగ్గా మూతలు పెట్టకుండా వదిలేస్తే వాసన పోదా?!" అంది.

"అమ్మా! చూశావా? ఎంతెంత మాటలంటుందో వదినా!" వెంటనే తల్లికి ఫిర్యాదు చేసింది రవళి. అసలే శకుంతలకి వళ్లుమండిపోతోంది.

"కోడల్ని కూడా కూతురిలా చూసుకోవాలనే వుద్దేశంతో అది వుద్యోగస్తురాలు కదా అని పాపం అది అలసిపోయి యింటికి వస్తే దానికి అన్ని సేవలు చేస్తున్నాను. అప్పుడే వచ్చి రెండు నెలలయింది. రెండు జీతాలు అందుకుంది. అత్తమ్మా! ఇదిగో నా జీతం! అని యిప్పటి దాకా అన్న పాపాన పోలేదు. నెలకొచ్చే అయిదువేలూ ఏం చేస్తోందో?" రుసరుసలాడింది.

చపాతీల పిండి కలపమని వసంతతో అంది శకుంతల ఒకరోజు. వసంత మాట్లాడకుండా వచ్చి గోధుమ పిండిలో ఎక్కువ నీళ్ళు పోసి కలిపేసి


త్వరలో ప్రారంభం!

**కొత్త సీరియల్**

# త్రివేణి

రచన

## ఎం. సుగుణారావు

ప్రతి పురుషుడి విజయం వెనుక ఒక స్త్రీఉంటుంది. కానీ ప్రతిస్త్రీ పతనం వెనుక ఉండేది మాత్రం పురుషుడే! అలా పతనం చెందిన అయిదుగురు స్త్రీల కథ.

భర్త ఎవరో తెలియదు. తన కూతురికి తండ్రి ఎవరో చెప్పలేని నిర్భాగ్యురాలు శాంతమ్మ.

చీకటి సామ్రాజ్యాన్ని విస్తరింపచేసి చివరికి పెంపుడు కూతురు కారణంగా ఆత్మహత్య చేసుకున్న ముత్యాలమ్మ.

ఒక మగాడి చేతిలో మోసపోయి కన్న కూతురిని చూసుకోకుండానే కన్నుమూసిన వరలక్ష్మి.

సినిమా వ్యామోహంలో జీవితాన్ని నాశనం చేసుకొని చివరికి పిచ్చిదైపోయిన స్పందన.

నిజంగా సుశీలే అయినా నిజం కోసం పోరాడి, పగ, కాముకత, రాక్షసత్వం, రాజకీయం వంటి విషసంస్కృతికి బలైపోయిన సుశీల.

వైవిధ్యంతో కూడిన ఇతివృత్తంతో ఆద్యంతం ఆకట్టుకునే కథా సంవిధానంతో సాగే సరికొత్త సీరియల్!

పల్చగా జావలా తయారు చేసింది. అది చూడగానే శకుంతల కోపం అధికమైంది.

"అదేమిటే! చపాతీల పిండి కలపడం రాదా! అన్ని నీళ్ళు పోసేసి అలా తగులబెట్టావు?" అంది అరుస్తూ. వసంత మాట్లాడకుండా తన గదిలోకెళ్ళిపోయింది.

మరొక రోజు ఫ్రిజ్‌లో సీసాలతో నీళ్లు పెట్టమని రవళి పని పురమాయించింది వదినకి. వసంత సీసాల్లో నీళ్ళు పోస్తూ పరధ్యానంగా వుండడంతో సీసా నిండిపోయి నీళ్ళు కింద కారిపోతున్నా పట్టించుకోలేదు. రవళి గబగబా వచ్చి వదిన చేతిలోంచి సీసా లాక్కుని కసిరినంత పని చేసింది. "అదేమిటి వదినా? కళ్ళు మూసుకుపోయాయా?" అంది. వసంత మాట్లాడకుండా అక్కడ్నుంచి వెళ్లిపోయింది. ఎవరితోనూ మాట్లాడదు. ఏది అడిగినా జవాబు చెప్పదు. ఏ పని చెప్పినా అలాగే చేస్తుంది. రవళి వదినతో అంది. "వదినా! పనులు రాకపోవడం తప్పుకాదు. పన్లు నేర్చుకోవాలని అనిపించకపోవడం, నేర్చుకునే ప్రయత్నం చెయ్యకపోవడం తప్పు! నేర్చుకున్నా రాకపోవడానికి అదేమీ బ్రహ్మ విద్య కాదు" నిష్ఠూరంగా అంది.

ఒక రోజు అభి ఇంటికి వస్తూ వుండగా మోటారు సైకిల్ యాక్సిడెంట్ అయింది. కాలు ఫ్రాక్చర్ అయింది. హాస్పిటల్‌లో చేర్చారు. వసంత అభిని చూడ్డానికి వెళ్లలేదు. సరికదా! హాస్పిటల్ నుంచి యింటికి వచ్చిన భర్తకు దగ్గరగా వెళ్లి "ఏమయింది? యాక్సిడెంట్ ఎలా అయింది? ఇప్పుడెలా వుంది?" అని కూడా పలకరించలేదు.

**మా ఊరి ఎం.ఎల్.ఏ**


మానిఫెస్టోలు నిండా
ప్రగతి
అదే వారి సంస్కృతి
అధికారం నిండా
అవినీతి
అదేవారి రాజనీతి

\- ఈతకోట సుబ్బారావు

ఆమె వింత ప్రవర్తనకి యింట్లో అందరూ ఆశ్చర్యపోయాడు అభి నిర్లిప్తంగా వుండిపోయాడు.

రవళికి ఏదో అనుమానం!...వదిన ఇష్టం లేని పెళ్లి చేసుకుందా? అంటే అన్నయ్యలాగే అన్నమాట! కాని ఎవరితోనూ మాట్లాడదు. ఎప్పుడూ పరధ్యానంగా వుంటుంది...ఏదో బలమైన కారణం వుండివుంటుంది...అదే విషయం వాళ్ల వదినని అడిగింది.

"ఏమిటో నాకూ తెలియదు. నాకు ఒకసారి ఏడవాలనిపిస్తుంది. ఇంకొకసారి నవ్వాలనిపిస్తుంది. ఎవరితోనూ మాట్లాడాలని వుండదు. ఏదో గిల్టీ ఫీలింగు వుంది నాకు. ఒక్కొక్కసారి చచ్చిపోవాలనిపిస్తుంది. జీవితం మీద విరక్తి కలుగుతుంది!" అంది వసంత ఏడుస్తూ. రవళి అనుమానం నిజమైంది. ఒక రోజు రాత్రి అన్నయ్య, వదిన పడుకున్న గది కిటికీ కున్న చిన్న గ్యాప్‌లోంచి వాళ్ళేం చేస్తున్నారో అని రహస్యంగా చూసింది రవళి. వాళ్లిద్దరూ మంచానికి ఆ చివర ఒకరు, ఈ చివర ఒకరు పడుకుని వున్నారు. పరిస్థితి అర్థమయీ కానట్టుగా వుంది రవళికి. ఒక రోజు వసంత బాత్‌రూంలో వున్న టైంలో రవళి మెల్లగా వసంత హేండ్‌బ్యాగ్




తెరిచి టాబ్లెట్లు తీసి వాటి మీద రాసి వున్న పేర్లను ఒక కాగితం మీద చకచక రాసుకుని, టాబ్లెట్లు తిరిగి హేండ్‌బ్యాగ్‌లో పెట్టేసి ఇవతలకు వచ్చింది. వసంతని రోజూ అబ్జర్వ్ చేస్తోంది రవళి. ఎవరితోనూ మాట్లాడకుండా టి.వి.ముందు కూర్చుంటుంది. టి.వి మీద దృష్టి వుండదు. శూన్యంలోకి చూస్తూ వుంటుంది. ఎప్పుడూ ఏవో టాబ్లెట్లు వేసుకోవడం...సమయం దొరికితే చాలు పడుకోవడం చేస్తుంది. ఇంటికెవరు వచ్చినా మాట్లాడదు. లోపలికి వెళ్లిపోతుంది. రవళి తనకి తెల్సిన డాక్టరు దగ్గరకు వెళ్లి ఆ టాబ్లెట్సు పేర్లు చూపించి అడిగింది "అవి ఎందుకు వేసుకుంటారు?" అని.

"అవి మెంటల్ ఇన్ బాలెన్స్ వున్నా, మెంటల్ ప్రెషర్ వున్నా ఆ టాబ్లెట్లు వాడతారవి" డాక్టరు చెప్పడంతో ఆమె గుండె జారిపోయింది. ఇంటికొచ్చి తల్లితో చెప్పింది.

ఆవిడ పక్కలో బాంబు పడ్డట్టు అదిరిపోయింది.

"పిచ్చిదాన్ని అంటగట్టారు దేవుడోయ్! ఇదేం గ్రహచారం మనకి! దాని ప్రవర్తన చూస్తుంటే నాకు మొదట్నుంచీ అనుమానంగానే వుంది" చిందులు తొక్కసాగింది ఆమె.

"అమ్మా! అలా అరవకు. దానిని 'పిచ్చి' అనరు. మెంటల్ డిప్రెషన్ అంటారు!"

"అవ్వ పేరే ముసలమ్మ!" కసిరింది కూతుర్ని.

"లేదమ్మా! డాక్టరు దగ్గర ట్రీట్‌మెంట్ తీసుకుంటే తగ్గుతుందేమో. అయినా అన్నయ్య వచ్చాక మాట్లాడదాం. వూరుకో" అప్పటికి శాంతింపజేసింది రవళి.

అభి యింటికి వచ్చాక అన్ని విషయాలు వివరంగా చెప్పారు వాళ్ళంతా కల్సి. అభి అందరివైపు ఒకసారి అదోలా చూశాడు. తర్వాత అన్నాడు- "మీకు రెండు నెలల తర్వాత తెల్సిన విషయం నాకు రెండు రోజుల తర్వాతే తెలిసింది. నన్నేం చేయమంటారు? చేసిందంతా మీరు! ఆ అమ్మాయి గురించి సరిగ్గా ఎంక్వైరీ చెయ్యకుండా పెళ్లి చేసేసి నా బ్రతుకు నాశనం చేసేశారు. నా జీవితం ఎలాగూ ముక్కలైపోయింది. మీరు చేసిన తప్పుకి మీరే అనుభవించండి" కోపంగా, బాధగా అరిచాడు అభి.

* * *

వసంతకి ఆ యింటి వాతావరణం, మనుషులు నచ్చలేదు. అసలు పెళ్లి చేసుకోవాలనే ఆలోచన తనకేమాత్రం లేదు. తన మనసుకి తగిలిన గాయం చిన్నదేమీ కాదు. ఆ గాయం అప్పటికీ యిప్పటికీ ఎప్పటికీ మానదు...ఆమె



## రియల్లీ గ్రేట్

బిపాసా తన వంపుసొంపులతో బాలీవుడ్‌లో తిరుగులేని స్థానాన్ని సంపాదించుకున్న విషయం అందరికీ తెలిసిందే. ప్రస్తుతం బిపాసా బాలీవుడ్‌లో టాప్ హీరోయిన్. ఆమె నటించిన చిత్రం తప్పకుండా హిట్ అవుతుందనే భావన నిర్మాత, దర్శకులలో నాటుకుపోయింది. ఈ విషయం మరోసారి రుజువైంది. ఇ.నివాస్ దర్శకత్వం వహిస్తున్న 'తుమ్' చిత్రంలో ఐటమ్ డాన్స్ చేసిన బిపాసా ఆ చిత్రంలోని హీరో, హీరోయిన్ల కంటే ఎక్కువ రెమ్యూనరేషన్ తీసుకుందట. బిపాసా రియల్లీ గ్రేట్! ఇండస్ట్రీలోకి వచ్చిన అతి తక్కువ సమయంలో ఇంతటి రెమ్యూనరేషన్ తీసుకోవడం బిపాసాకే చెల్లింది.

మనసు బాధగా మూలిగింది. ఆమె ఆలోచనలు గతంలోకి వెళ్లాయి...


ప్రసాదుని వసంత గాఢంగా ప్రేమించింది. చాలా మంచి వాడని, యోగ్యుడని అతనికి మనసిచ్చింది. కలిసి తిరిగారు. పెళ్లి చేసుకుందామంది. ఒక రోజు రాత్రి ఫస్టు షో సినిమాకి వెళ్లి వస్తూ డిన్నరు చేద్దామని హోటల్‌కి తీసుకెళ్లాడు ప్రసాదు. అతని మనసులోని అలాంటి దురాలోచన వుందని వసంతకి తెలీదు. డిన్నరు అయ్యాక తిన్నగా హోటల్‌రూంకి తీసుకెళ్లాడు. ఎందుకో అనుకుని వసంత ప్రసాదు వెంట వెళ్లింది. గదిలో అడుగు పెట్టాక అతని దుర్బుద్ధి బయట పడింది.

"ఎలాగూ పెళ్లయ్యాక మనం భార్యాభర్తలవుతాం. పెళ్లికి ముందు ఆ శోభనం భలే థ్రిల్‌గా వుంటుంది. నన్ను కాదనకు" అంటూ బలవంతం చేశాడు. వసంత భయపడింది. తర్వాత అతని వంక అసహ్యంగా చూస్తూ "నీ నిజస్వరూపం యిదా! తెలియక నీకు మనసిచ్చి మోసపోయాను" అని రుద్ధ కంఠంతో పలికింది.

ప్రసాదు వంకరగా నవ్వాడు. ఆమె బట్టలన్నీ ఒక్కొక్కటీ విప్పేస్తూ వుంటే వసంత తీవ్రంగా పెనుగులాడింది. ప్రసాదుని గిల్లింది, రక్కింది, కొట్టింది. కరిచింది, అరిచింది. అయినా ప్రసాద్ ఖడ్గమృగంలా మరింత విజృంభించి ఆమెని చాచి లెంపకాయ కొట్టి తన బలమంతా వుపయోగించి ఆమెని పూర్తిగా ఆక్రమించుకుని బలాత్కారం చేసి అనుభవించాడు. ఆమెకు వెంటనే స్పృహ తప్పిపోయింది. లేచాక జరిగిన భయంకర సంఘటన కళ్లముందు కదలగానే ఆమెకి ముచ్చెమట్లు పోసాయి. తననెవరో అగాధంలోకి తోసేసినట్లుగా అనిపించింది. ఎలాగో యింటికి చేరుకుంది. ఆ దృశ్యం ఆమె మనసులో ఒక చేదు ముద్రవేసింది. ఆ తర్వాత ప్రసాదు మరి వసంతకి కనబడలేదు!! కుళ్లి కుళ్లి ఏడ్చింది. ప్రేమ అన్నది ఒక చేదు అనుభవంగా మిగిలిపోయింది ఆమె మనసులో. ఏదో తెలియని దిగులు, భయం, బాధ, పేరుకుపోయి మనసంతా అల్లకల్లోలంగా మారిపోయింది. ప్రాణం వున్నా, గుండె కొట్టుకుంటున్నా ఎలాంటి అనుభూతులు లేని జడత్వం ఆవరించింది. ఎప్పుడూ వంటరిగా కూర్చుని మానసిక హింసను అనుభవించసాగింది. ఎన్నోసార్లు చచ్చిపోదామని అనుకుని మళ్లీ ఎందుకో ఆ ఆలోచన మానుకుంది. తల్లిదండ్రులకీ విషయం తెలిసి మందలించారు.

"వసంతా! మరీ అంతలా బెదిరిపోతే ఎలా? లోకంలో ఎందరికో ఇలాంటివి జరుగుతుంటాయి. అంత మాత్రాన వాళ్లంతా నీలా జీవచ్ఛవంలా వుంటున్నారా? జరిగింది నీకు కాదు అనుకుని మనసు గట్టి చేసుకుంటే ఎలాంటి సమస్యా వుండదు.నీకు మంచి పెళ్లి సంబంధం చూశాం. పెళ్లి చేసుకో. గతాన్ని మర్చిపో. నీ భవిష్యత్తుని అందంగా తీర్చి దిద్దుకో" అని నచ్చజెప్పారు. అయినా ఆమె మనసు ఆమె మాట వినడం లేదు.ఆ చేదు జ్ఞాపకాన్ని మనసు నుంచి చెరిపెయ్యలేకపోతున్నది. ఏదో గిల్టీ ఫీలింగు మొదలైంది ఆమెలో. జరిగింది తల్చుకుని అనుక్షణం మనసులో చిత్రవధ అనుభవిస్తూనే వుంది వసంత.

ఆమె మనసు అనుక్షణం వెక్కిరిస్తూనే వుంది. వేధిస్తూనే వుంది. ఎదురు తిరుగుతూనే వుంది. బాగా మెంటల్ డిప్రెషన్‌కి లోనయిన వసంతని ఆమె తండ్రి డాక్టరుకి చూపించాడు. ఆయన ఏవో మందులు రాసి అవి రెగ్యులర్‌గా వాడమన్నారు. అప్పట్నుంచి ఆ మందులు వాడుతోంది. అవి స్టెరాయిడ్స్! అవి వాడితే విపరీతంగా నిద్ర వచ్చేస్తుంది వసంతకి. ఆఫీసులో పని కూడా సరిగ్గా చెయ్యలేకపోతోంది. మేనేజరు తనని వుద్యోగంలోంచి తీసేస్తానని వార్నింగ్ ఇచ్చాడు మూడుసార్లు! అందుకే పెళ్ళి అన్నది నామమాత్రంగా నేరమయినట్టు భావించింది. భర్త దగ్గరకొస్తే ఏదో గిల్టీ ఫీలింగు వచ్చేస్తోంది.




కళంకిత అయిన తను, భర్తకి తన శరీరాన్ని అర్పించుకోలేకపోతోంది. అలాగని నిజం చెప్పేస్తే కొంప మునిగిపోతుంది. వసంత తండ్రి ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ విషయాన్ని ఆమె భర్తతో చెప్పొద్దని ఒట్టు వేయించుకున్నాడు! అందుకేనేమో భర్త తనతో ముభావంగా వుంటున్నాడు...అని ఆమె అనుకుంటుంది. ఒకవేళ తన గతం అతనికి తెల్సిపోయి అలా నిర్లిప్తంగా వుంటున్నాడేమోననే అనుమానం కూడా అప్పుడప్పుడు కలిగి ఆమెని భయపెడుతోంది. ప్రతి చిన్న విషయానికీ ఇంట్లో అత్త, ఆడబడుచుల విమర్శలు, విసుర్లు, ఎత్తి పొడుపులు, వేధింపులు...ఎక్కువయిపోయాయి!! వసంత ఆలోచిస్తోంది...తనకి ఈ మధ్య పరధ్యానం ఎక్కువైపోయింది. ఏ పని చేసినా ఆ పని మీద ధ్యాస వుండడం లేదు. ఏం మాట్లాడుతున్నదో తనకే తెలీడం లేదు. మాట్లాడ్డం అయిపోయాక "ఇదేమిటి యిలా మాట్లాడాను!" అనుకుంటుంది. ఏమిటో గట్టిగా ఏడవాలని, జుట్టు విరబోసుకోవాలని, బట్టలు చింపేసుకోవాలని, గట్టిగా అరవాలని, చచ్చిపోవాలని...తీవ్రంగా అనిపిస్తోంది వసంతకి.

ఆ రోజు"అలాంటప్పుడు పెళ్ళెందుకు చేసుకున్నావు?" అని అత్తగారు నిలదీసింది. తనకి ముందు నుంచే జీవితం మీద విరక్తి ఏర్పడింది. అందుకే ఆ రోజు ఆఫీసు నుంచి అత్తవారింటికి వెళ్ళకుండా తిన్నగా పుట్టింటికి వెళ్లిపోయింది!!

వసంత మరి అత్తవారింటికి వెళ్లదలచుకోలేదు...

* * *



రెండు రోజుల తర్వాత...వసంత వాళ్ళమ్మవాళ్ళింట్లోనే వుందని, రోజూ ఆఫీసుకి వెళ్లి వస్తున్నదని అభిషేక్‌కి తెలిసింది. ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఎలా వెళ్లిందో అలాగే తిరిగి వస్తుందనుకున్నారు కొన్నాళ్ళు. వసంత వచ్చే సూచనలు కనబడకపోయేసరికి ఇంట్లో అందరికీ భయం పట్టుకుంది.

నెల రోజుల తర్వాత వసంత తండ్రి ఫోన్ చేశాడు "వసంత చిన్న పిల్ల! ఎవరో ఏదో అన్నారని వచ్చేసింది. దానికి నచ్చజెప్పానులే. మీ ఇంటికి వచ్చి దిగపెడతాను బాబూ!"

అభికి చాలా కోపం వచ్చింది మావగారి మీద.

"మీ అమ్మాయి ఆరోగ్యం సరిగా లేదు. ఆమెని సరైన డాక్టరుకి చూపించి ట్రీట్‌మెంట్ ఇప్పించండి. ఆమె ఆరోగ్యం పూర్తిగా కుదుట పడ్డాక అప్పుడు ఆలోచిద్దాం" అన్నాడు అభిషేక్ ఖచ్చితంగా.


## యాష్ చోప్రాకు దాదాఫాల్కే అవార్డు

ప్రముఖ దర్శకుడు, నిర్మాత అయిన యాష్‌చోప్రాకు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు లభించింది. 2001వ సంవత్సరానికి గాను ఆయన ఈ అవార్డుకు ఎంపికయ్యారు. సినిమా రంగానికి విశిష్ట సేవలను అందించిన వారికోసం 1969లో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును నెలకొల్పారు. ఈ అవార్డు కింద రెండు లక్షల రూపాయల నగదు, ఒక శాలువా, స్వర్ణకమలం ప్రదానం చేస్తారు.

"మా అమ్మాయికేమయింది? బాగానే వుంది" అతని బుకాయింపులు వింటుంటే అభికి వళ్లు మండిపోతోంది! "ఎన్ని అబద్ధాలు ఆడగలడు అతను!" అనుకున్నాడు అభి కసిగా. వసంతని ఇహ ఎట్టి పరిస్థితుల్లోనూ జీవితంలోకి ఆహ్వానించదల్చుకోలేదు అభి. నిజంగా వసంత తిరిగి వచ్చినా...ఆ అమ్మాయితో ప్రమాదమే.

వసంత తిరిగివచ్చినా, ఇంట్లో ఎవరిమీదైనా కోపం వచ్చి తనని తాను బ్లేడుతో కోసేసుకున్నా, నిద్ర మాత్రలు మింగినా, అయిదు అంతస్తు నుంచి దూకేసినా ముందుగా అభిని, వాళ్ల అమ్మా నాన్నలని తీసుకెళ్లి జైల్లో కూర్చోబెడతారు. లక్ష ప్రశ్నలు వేసి చంపుతారు! అది తల్చుకుంటేనే అభికి వళ్లు గగుర్పొడిచింది. ఆ విషయం ఇంట్లో చెప్తే వాళ్ల అమ్మ, నాన్నలు నిజంగా భయపడిపోయారు. కత్తివేటుకి నెత్తురు చుక్కలేనట్టుగా తెల్లగా పాలిపోయాయి వాళ్ల ముఖాలు! తను డైవోర్సు కావాలని అప్లయి చేసినా వసంత చెప్పిందే పూర్తిగా నమ్ముతుంది కోర్టు! ఎందుకంటే వసంత ఆడపిల్ల కాబట్టి!! సింపతీ ఎప్పుడూ ఆడపిల్లవైపే వుంటుంది. వసంత అక్కడ ఏం చెప్తుందో?! ఇవన్నీ ఆలోచిస్తుంటే అభికి రకరకాల భయాలు పట్టుకున్నాయి.

ఈమధ్య సరిగా పని చెయ్యకపోవడం వల్ల వసంత వుద్యోగం వూడిపోయిందని తెలిసింది! ఇప్పుడు అభి విడాకులు తీసుకోవాలని అనుకుంటున్నాడు. అతను ముందుగా విడాకులకి అప్లయి చేస్తే అతని శాలరీ నుంచి ఫిఫ్టీ పర్సెంట్ వసంతకి మెయింటినెన్స్ క్రింద ప్రతి నెలా యిచ్చుకోవాలి! ఇదొక తల నొప్పి వ్యవహారం! వసంత డైవోర్సుకి అప్లయి చేస్తే తొందరగా దొరికినట్టుగా అభి విడాకులకి అప్లయి



# (గళ్ల) నుడి కట్టండి!

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | | 3 | ■ | 4 | ■ |
| ■ | | ■ | | ■ | 5 | |
| 6 | | ■ | 7 | 8 | | ■ |
| | ■ | 9 | ■ | | ■ | 10 |
| 11 | | | 12 | ■ | ■ | |
| | ■ | ■ | 13 | | | |
| ■ | 14 | | | ■ | ■ | |

**పజిల్‌చేరవలసిన తేదీ**

**04-01-2003**

**అన్ని సమాధానాలు సరిగ్గా రాసిన వారిలో లాటరీ పద్ధతిలో ఎంపిక చేసి 5 గురికి రూ. 75/- చొప్పున అందచేస్తాము**

ఈ క్రింది కూపన్ పూర్తిచేసి దీనిని మీ జవాబుతో జతపర్చాలి.

పేరు ........................................................

చిరునామా........................................................

........................................................

........................................................

పిన్‌కోడ్ : ☐☐☐☐☐☐

## ఆధారాలు:

## అడ్డం

1. దీని వంకర తీయలేమని సామెత

5. తిరగబడ్డ పడక

6. చీరతోపాటు కూతిరికి పెట్టేది

7. ఒక తంత్రీ వాద్యము

11. చదవడం, వణకడం ఇలాగే

13. అటునుంచి పశ్చిమ దిక్కు

14. తిరగబడ్డ సరస్సు

కూర్పు : పోపూరి విశ్వనాథ్

## నిలువు

2. పక్షులకు ఉండేవి చెదిరినాయి

3. హెచ్చు తగ్గులు లేకుండా సరిగ్గా

4. ఒక పద్య విశేషం

6. సముద్రం అల్లకల్లోలంగా ఉన్నది

8. అన్నము

9. ఇది లాగితే డొంకంతా కదిలిందని సామెత.

10. రాష్ట్రపతి అయిన ఒక తెలుగు ఉపాధ్యాయుడు.

12. పైకి ఝళిపించేది

11-12-2002 (గళ్ళ) నుడి కట్టండికి లాటరీ పద్ధతిలో ఎంపికైన విజేతలు

1. **ఎస్. మౌళి, శ్రీకాకుళం**
2. **పి. పద్మజ , కలకత్తా**
3. **ఎల్. విజయ, చైన్నై**
4. **జి. శ్రావ్య, గుంటూరు**
5. **హెచ్. వైదేహి, ఆత్మకూరు**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఎ | ని | మి | ది | ■ | పిం | జ |
| గ | ■ | ■ | మి | త | గ | ■ |
| తా | త్సా | ర | ము | ■ | ళి | తా |
| ళి | ■ | క్టీ | ■ | యా | ■ | వు |
| ■ | స | ము | దా | య | ము | ■ |
| మ | భ్య | ■ | ■ | వ | ■ | ఆ |
| ■ | త | కై | ■ | రం | త | గం |

చేస్తే అంత తొందరగా దొరకవు! ఆ అమ్మాయికి మెంటల్ వుందని డాక్టరు దగ్గర్నుంచి సర్టిఫికేట్ తెస్తే విడాకులు దొరకవచ్చు. కాని సర్టిఫికేట్ తేవడం ఎలా? అలాంటి సర్టిఫికేట్ ఎలా సంపాదించడం? వసంత...ఇప్పుడు...ఇలాంటి పరిస్థితుల్లో సైకియాట్రిస్ట్ దగ్గరకి రమ్మంటే వస్తుందా? వాళ్ల నాన్న అఖండుడు. అతను తన కూతుర్ని అసలు పంపించడు!!

ఇందులో తప్పెవరిదో అర్థం కావడం లేదు!!?

మానభంగానికి గురయి మెంటల్ యిన్ బాలన్స్ వున్నా కూతురికి, ఇష్టం లేని పెళ్లి చేసి బరువు దించుకోవాలనుకోవడం...తన కూతురి పరిస్థితిని దాచి పెట్టి ఒక అమాయకుడ్ని మోసం చెయ్యడం, వసంత తండ్రి తప్పా?!!

గతాన్ని మర్చిపోలేక, ఆ చేదు అనుభవాన్ని మింగలేక, కక్కలేక తనకి అసలు పెళ్ళే ఇష్టం లేదని తల్లిదండ్రులకి చెప్పినా వినకుండా వాళ్ళు తన పెళ్లి చేసినప్పుడు, ఒక మగాడి చేత అయిష్టంగానే తాళి కట్టించుకుని, అత్తవారింటికి వెళ్లినా ఏదో గిల్టీ ఫీలింగ్ వచ్చి భర్తని దగ్గరకు రానివ్వక, అత్తవారింట వాతావరణం సరిపడక పుట్టింటికి వచ్చి చేరిన వసంత తప్పా?!!

ప్రేమించిన అమ్మాయి రూపాన్ని మనసులోంచి చెరిపెయ్యలేక పోయినా, పరిస్థితుల్తో రాజీ పడదామని ప్రయత్నించి, ఏ అమ్మాయి అయితేనేం అని మనసుకి సర్ది చెప్పుకుని ఒక ఆడపిల్ల జీవితంలో ప్రవేశించి కూడా ఆ అమ్మాయికి సరైన న్యాయం చెయ్యకపోవడం అభిషేక్ తప్పా?!!

భార్యాభర్తలు రాత్రి గదిలో పడుకున్నప్పుడు కిటికీ రంధ్రంలోంచి రహస్యంగా చూడ్డం సభ్యత కాదని తెలిసినా చూడ్డం, వదిన వస్తువుల్ని ఆశించడం, ఆశించినవి అందకపోతే ఆమెని అభాసుపాలు చెయ్యడం రవళి తప్పు కాదా?!

కోడలిగా వచ్చిన అమ్మాయికి స్వతంత్రం యివ్వాలని, ఆమె జీతాన్ని ఆశించకూడదని, ఏ కారణం చేతో ఆ అమ్మాయి డిప్రెషన్‌తో బాధ పడుతుంటే నెమ్మదిగా అడిగి తెల్సుకుని సాధ్యమైనంత వరకు ఆమె వ్యధని తీర్చాలని అనుకోకపోవడం అత్తమామల తప్పు కాదా?!!

ఒకరంటే ఒకరికి ఏమాత్రం ఇష్టంలేని ఇద్దరికీ పెళ్లి చేసి...వాళ్లు తమ అయిష్టాన్ని వెల్లడించలేని నిస్సహాయ స్థితిలో వుంటూ కూడా పాము-ముంగిసల్లా...ఒకే ఇంట్లో వుండి కల్సి కాపురం చెయ్యాలనే పాత ఆచారాలు కొనసాగించడం...ఎవరి తప్పు?

ఈ సమాజానిదా? పెద్దలదా? వివాహ వ్యవస్థదా? తప్పెవరిది?!!!

❋